క్లుప్తంగా

లక్ష్య సాధనకు శ్రమించాలి



అక్కచెల్లెళ్లు వర్షిత, ఇంద్రలేఖను అభినందిస్తున్న దృశ్యం

గుంతకల్లు: లక్ష్య సాధనకు పట్టుదల, నిరంతర కృషి ఏకైక మార్గమని గుంతకల్లు రైల్వే డివిజనల్ ఆర్‌పీఎఫ్ కమాండెంట్ మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని నక్కనదొడ్డి గ్రామానికి చెందిన అక్కచెల్లెళ్లు వర్షిత, ఇంద్రలేఖ ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన విషయం తెలిసిందే. శనివారం ఆర్‌పీఎఫ్ కమాండెంట్ మురళీకృష్ణ ఇద్దరిని తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రామాంజినేయులు, నాయకులు ఆర్‌హెచ్‌ఎం కాశీనాథ్, పురుషోత్తం, సుబ్బరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, నారయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పవమాన సూక్త హోమం

తాడిపత్రి అర్బన్: లోక కళ్యాణార్థం వికాస తరంగిణి ఆధ్వర్యంలో పవమాన సూక్త హోమ సహిత అష్టోత్తర శత కళశాభిషేకాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. సాలగ్రామ వైద్య ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద శనివారం అయ్యప్ప స్వామి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో అయ్యప్ప స్వామిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదానం చేశారు.

భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

పామిడి: భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ధ్యేయమని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్ అన్నారు. తహసీల్దార్ ఎస్ శ్రీధర మూర్తి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వివిధ సమస్యలపై గ్రామస్తులు 75 అర్జీలు అందజేశారు. .

గుత్తి రూరల్: మండలంలోని కొత్తపేట గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామంలో జరిగిన సదస్సుకు గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఓబులేసులు హాజరై వినతిపత్రాలు స్వీకరించారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై దాడి

పెద్దవడుగూరు: మండల కేంద్రమైన పెద్దవడుగూరులో చిన్నవడుగూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మధన్‌మోహన్‌రెడ్డి (మధు)పై టీడీపీ నాయకులు దాడికి తెగబడ్డారు. బస్టాండు దగ్గర ఉన్న బేకరి వద్ద కొంత మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి ఉండగా అక్కడికి టీడీపీ కార్యకర్త రావడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. తనతో గొడవపడుతున్నారని టీడీపీ నాయకుడు చిన్నవడుగూరు దివాకర్‌రెడ్డికి ఫోన్ చేయడంతో కార్యకర్తలతో అక్కడికి చేరుకొని మధన్‌మోహన్‌రెడ్డిపై కట్టెలతో దాడి చేసినట్లు ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. బాధితుడు మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దివాకర్‌రెడ్డి, రమేష్, చిరంజీవిలపై కేసు నమోదు చేశామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దవడుగూరు: యాడికి మండలంలోని అదాని సిమెంట్ కర్మాగారంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడుకు చెందిన శివకేశవ్ అనే కార్మికుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రభుత్వం మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం ప్రకటించింది. శనివారం ఇన్‌చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.లక్ష చెక్కు అందజేశారు. దీంతో పాటు ఇంటి స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్‌ను అందజేశారు.

నెట్టికంటుడి సేవలో మంత్రాలయం ఎమ్మెల్యే



ఎమ్మెల్యే బాల నాగిరెడ్డికి తీర్థ ప్రసాదాలను అందజేస్తున్న ఆలయ అర్చకులు

గుంతకల్లు రూరల్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి శనివారం సాయంత్రం కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబ సభ్యుల పేర్లతో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కసాపురం బస్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు.

జగమంత సంబరం



వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం, జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఊరూ వాడా సంబరంగా జరుపుకున్నారు. గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని అన్ని ప్రాంతాల్లోనూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు, జగన్ అభిమానులు శనివారం పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టడంతో పాటు జోరుగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

- ఘనంగా జననేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మేలును గుర్తుచేసుకున్న జనం



బుక్కరాయసముద్రం మండలం చెరువుకట్ట వద్ద కేక్ కట్ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి, పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

యాడికి: వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని పిన్నేపల్లిలో ఆ పార్టీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ 19వ వార్డు సభ్యుడు శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ నాయకుడు జగన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలసి కేక్ కట్ పంచిపెట్టారు. కార్యక్రమంలో యాడికి ఉప సర్పంచు కాసా చంద్రమోహన్, నాయకులు కోట చౌదరి, రామచంద్రారెడ్డి, లోకేష్ రెడ్డి, మహేష్‌రెడ్డి, శివకృష్ణ, తూట్రాలపల్లి సర్పంచు సంజీవరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రిటౌన్: పట్టణంలో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఆయన స్వగృహంలో ఆయన సతీమణి కేతిరెడ్డి రమాదేవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ కొనిదల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో ఆవులతిప్పాయిపల్లి వద్ద ఉన్న రమణమహర్షి అనాథ పిల్లల ఆశ్రమం, వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీ నాయకుడు ఫయాజ్‌భాషా ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో కేక్‌కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రియాజ్, పేరం ఆదినారాయణరెడ్డి, ఆలూరు రాజగోపాల్‌రెడ్డి, విజయ్, భాస్కర్, అలి, శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, నాగేశ్వరెడ్డి, నాగరాజు, రామచంద్రారెడ్డి, వరుణ్, సాయిరెడ్డి, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, షబ్బీర్, చిట్టీ, జునీజ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు: మండలంలో పెద్దవడుగూరు, క్రిష్టిపాడు తదితర గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్, స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.

శింగనమల: శింగనమలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు తెచ్చిన కేక్‌ను ఎంపీపీ యోగేశ్వరి కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు బొమ్మన శ్రీరామిరెడ్డి, సర్పంచులు వెంకట్రాముడు, మండల కోఆప్షన్ మెంబరు అలీ, వైఎస్సార్‌సీపీ నాయకులు నవీన్, భాస్కర్ రెడ్డి, బెస్త ప్రసాదు, సాయి పాల్గొన్నారు.

యల్లనూరు: మండలంలో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను శనివారం జరుపుకున్నారు. శింగవరంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలు, నాయకులతో కలిసి బుక్కరాయసముద్రం చెరువుకట్ట వద్ద వైఎస్సార్‌సీపీ నేత ఆలూరు సాంబశివారెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

= నార్పల మండల వ్యాప్తంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం జరిపారు. అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, సర్పంచు మన్నీల సుప్రియ, ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

- పుట్లూరు మండల వ్యాప్తంగా శనివారం జగనన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. కడవకల్లు, జంగంరెడ్డిపేట, చింతకుంటలో సర్పంచ్ రామాంజనరెడ్డి, మల్లికార్జున ఆధ్వర్యంలో వేడుకలు జరిపారు.
- బుక్కరాయసముద్రం మండల వ్యాప్తంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా నేత ఆలూరి సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బీకేఎస్‌లోని ముసలమ్మ కట్ట వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి,నివాళులర్పించారు. సమన్వయ కర్త వీరాంజినేయులు, నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆలూరి సాంబశివారెడ్డి మాట్లాడారు. అనంతరం ప్రభుత్వాస్పత్రి వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- గార్లదిన్నె మండలంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు శనివారం నిర్వహించారు. గార్లదిన్నెతో పాటు కల్లూరు,మర్తాడు, తిమ్మం పేట, తలగాచిపల్లిలో వేడుకలు జరిపారు. అనంతరం ద్విచక్ర వాహనాలపై బుక్కరాయసముద్రానికి వెళ్లారు.

గుంతకల్లుటౌన్: సంక్షేమ పథకాలను అమలు చేసి నిరుపేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేదల ఆత్మబంధువని మున్సిపల్ చైర్‌పర్సన్ భవానీ, వైస్ చైర్‌పర్సన్‌లు నైరుతిరెడ్డి, మైమూన్ అన్నారు. శనివారం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కౌన్సిలర్ నీలావతి, మార్కెట్ వెంకటేష్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ, 14వ వార్డు ఇన్‌ఛార్జ్ వీరేష్, 3వ వార్డు రాఘవేంద్రల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. వైస్ ఎంపీపీ చింబిలి ప్రభావతి, పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నబాబు, పట్టణ అధ్యక్షుడు సుంకప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్ రామాంజనేయులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ భీమలింగప్ప పాల్గొన్నారు.

గుత్తి రూరల్: మండలంలోని పి.ఎర్రగుడి ఎస్టీ కాలనీలో ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మోటా నగేష్, ధనంజి, సాంబయ్య, రమేష్, జగన్ పాల్గొన్నారు.

పామిడి: వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలోని రోగులకు గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవ రెడ్డి ఆధర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, రామచంద్ర, సునీల్‌రెడ్డి, పార్వతీశ్వర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఓబులేసు, నారాయణ స్వామి, వీరాంజనేయులు, రజాక్, అబుసాలేహా, పుంజా నగేష్ యాదవ్, శివ, సాకే ఓబులేసు, శివారెడ్డి, ముత్యాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, బొల్లు వెంకట్రామిరెడ్డి, నరసింహుడు, రంగనాయకులు, నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు.

గుత్తి: గుత్తి, గుత్తి ఆర్‌ఎస్‌లలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కొత్తూరులో వైఎస్సార్ సీపీ నాయకుడు మల్లికార్జున ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు పీరా, గోవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శామ్యూల్, మున్సిపల్ వైస్ చైర్మన్ వరలక్ష్మి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్‌లు నైరుతి రెడ్డి,మైమూన్, మాజీ జడ్పీటీసీ ప్రవీణ్‌కుమార్ యాదవ్, మల్లయ్యయాదవ్, పట్టణ, మండల సచివాలయ కన్వీనర్లు రంగస్వామి, సుభాస్‌రెడ్డి, జిల్లా నాయకులు గురు ప్రసాద్‌యాదవ్, రాజ్‌కుమార్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బండగేరిలో ఉన్న లార్డు జీసస్ చర్చిలో పాస్టర్ వై.పి బాబు ఆధ్వర్యంలో పలువురు ఫాస్టర్లు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన సంబరాలు నిర్వహించారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫాస్టర్లు జాకోబ్; అబ్రహాం, మాజీ కౌన్సిలర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.



శింగవరంలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న నాయకులు, కార్యకర్తలు



యాడికి మండలం పిన్నేపల్లిలో కేక్ కట్ చేస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు



తాడిపత్రి: ముస్లిం మైనార్టీ నాయకుడు ఫయాజ్‌భాషా ఆధ్వర్యంలో..



తాడిపత్రిలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కన్వీనర్ రమేష్‌రెడ్డి



పెద్దవడుగూరు: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



గుత్తి రూరల్: పి.ఎర్రగుడి ఎస్టీ కాలనీలో..



పామిడిలో...



కల్లూరులో కేక్‌కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తాడిపత్రి: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి సతీమణి కేతిరెడ్డి రమాదేవి



శింగనమలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



నార్పలలో జగనన్న జన్మదిన వేడుకలు ఇలా..



పుట్లూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు



పుట్లూరు మండలం జంగంరెడ్డిపేటలో వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



గుత్తిలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు..

కౌన్సిలర్లపై వివక్ష తగదు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని

- కమిషనర్ వైఖరిపై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ల అసహనం

గుంతకల్లుటౌన్: వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించేందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జ్‌లపై మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఇతర అధికారులు వివక్ష చూపడం సరికాదు. వైఖరిని మార్చుకుని 37 వార్డులను సమానంగా చూడాలని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు కె.లింగన్న, రంగమ్మ సూచించారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. కమిషనర్ తీరుపై వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు అసహనం వ్యక్తం చేయగా.. తాను ఏకపక్షంగా వ్యవహరించబోనని, తమ కార్యాలయ అధికారులు, సిబ్బంది అలా వ్యవహరించినా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. టీడీపీ కౌన్సిలర్లు కృపాకర్, కెవి.నాగరత్నమ్మ మాట్లాడుతూ.. పట్టణంలో శానిటేషన్ అధ్వానంగా మారిందని, చెత్తసేకరణ క్రమంగా జరగట్లేదని పేర్కొన్నారు. జ్వరాలు విజృంభిస్తున్నా అధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. కౌన్సిలర్ లింగన్న మాట్లాడుతూ.. ఆర్‌ఓను సరెండర్ చేయాలన్నారు. గత సమావేశంలో కౌన్సిల్ తీర్మానం చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కౌన్సిల్ ప్రియాంబుల్‌ను డీఎంఏకు పంపామని కమిషనర్ చెప్పారు. కౌన్సిలర్ నీలావతి మాట్లాడుతూ.. తన వార్డులో పైప్‌లైన్ ఏర్పాటు, రోడ్డు నిర్మాణం చేపట్టాలని అడుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే నెలలోపు సమస్య పరిష్కరించకపోతే నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కౌన్సిలర్ సుమోబాషా మాట్లాడుతూ.. ప్రభుత్వం పన్నులను పెంచడమే కాకుండా అడ్వర్ట్‌జ్‌మెంట్ తదితర పన్నులను వసూలు చేయడం తగదన్నారు. కౌన్సిలర్ కుమారి మాట్లాడుతూ.. తన వార్డులో నీటి సమస్యను పరిష్కరించాలని, స్పాట్ డెలివరీ ట్యాంక్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. అజెండాలో పొందుపరిచిన అంశాలు, అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

గార్లదిన్నె: రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవాలని ఏఓ సోమశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఏఓ మాట్లాడుతూ ప్రభుత్వం వరికి క్వింటా రూ.2,300 మద్దతు ధర ప్రకటించిందన్నారు. మండలంలోని రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రైతులు ఈ పంట నమోదు, బమో మెట్రిక్ చేసుకున్న ప్రతి రైతు ప్రభుత్వ మద్దతు ధరకే అమ్ముకోవాలన్నారు.

టాలెంట్ టెస్టుకు స్పందన



విజేతలను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి: అనంతపురంలోని పలు ఇంటర్మీడియట్ కళాశాల్లో రెండోసంవత్సరం ఎంపీసీ చదువుతున్న విద్యార్థులు, హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గేట్స్ మ్యాథమేటిక్స్ టాలెంట్ టెస్టు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు గేట్స్ యా జమాన్యం బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్రారెడ్డి, కళాశాల కర స్పాండెంట్ వీకే పద్మావతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ కోసం భూమిపూజ

నార్పల: మండల కేంద్రంలో తాగునీటి పైపులైన్ ఏర్పాటుకు సర్పంచు మన్నీల సుప్రియ శనివారం భూమి పూజ చేశారు. వైఎస్సార్‌సీపీ నేత, అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 1,2,3,4,5 వార్డుల్లో నీటి సమస్య తీర్చేందుకు జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ జెడ్పీ నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు.ఆ నిధులతో పైపు లైను ఏర్పాటు చేసి ఐదు వార్డులకు సత్యసాయి తాగునీరు త్వరలోనే అందిస్తున్నట్లు తెలిపారు. ఉప సర్పంచు గవ్వల శ్రీరాములు, మాజీ సర్పంచు ఖాదర్‌వలిఖాన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమీర్, మాజీ కోఆప్షన్ దాడితోట బాష, బాలనాగి బయన్న, భూషణ్‌రెడ్డి, గొల్ల సుధాకర్, మోహన్, భరత్, నరసింహ, ఈడిగ రవి పాల్గొన్నారు.

ఇంటి గోడను ఐచర్ ఢీకొని ఒకరికి గాయాలు

గార్లదిన్నె: మండలంలోని ఇల్లూరులో ఓ ఇంటి గోడను ఐచర్ వాహనం ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మణికంఠ, కుటుంబ సభ్యులతో కలిసి ఇంట్లో నిద్రిస్తుండగా శుక్రవారం అర్ధ రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన శ్రీనివాసులు అనే వ్యక్తి ఐచర్ వాహనం రివర్స్ చేస్తూ మణికంఠ ఇంటి గోడను ఢీకొట్టాడు. దీంతో ఇంట్లో నిద్రిస్తున్న మణికంఠకు గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం అతన్ని అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

ప్రమాదాలపై అవగాహన

పెద్దపప్పూరు: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై ఎస్‌ఐ నాగేంద్ర శనివారం అవగాహన కల్పించారు.